

మెదడుకు.. పదునా?

# కరెంట్ మీటర్

**1** అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శిగా ప్రపంచ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి, నోబెల్ శాంతి బహుమతి అందుకుని.. ఇటీవల తన వందో ఏట మరణించిన ప్రముఖుడు ఎవరు?

**2** సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరిగిన 'రెడ్ సీ ఫిల్మ్ ఫెస్టివల్ 2023' సినిమా వేడుకల్లో 'వెరైటీ ఇంటర్నేషనల్ వాన్‌గార్డ్ డైరెక్టర్' సన్మానం అందుకున్న భారతీయ దర్శక నిర్మాత ఎవరు?

**3** 70 ఏండ్ల వయసులో ఉగాండాకు చెందిన ఓ వృద్ధురాలు కవలలకు జన్మనిచ్చింది. ఆఫ్రికా ఖండంలో అత్యంత పెద్దవయసులో తల్లయిన రికార్డు సాధించిన ఆ మహిళ ఎవరు?

**4** భారతీయ స్టార్టప్ కంపెనీల్లో ఓ విద్యాసాంకేతిక (ఎడ్‌టెక్) సంస్థ తనదైన ముద్రవేసింది. అయితే, ఇటీవల తన ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక ఆ సంస్థ యజమాని ఇల్లు తనఖా పెట్టినట్టు వార్తలు వచ్చాయి. అతనెవరు?

**5** ప్రముఖ ఆంగ్ల రచయిత రుడ్యార్డ్ కిప్లింగ్ రాసిన జంగిల్ బుక్‌లో బఘీరా అనే నల్ల చిరుతపులి పాత్ర ప్రసిద్ధి చెందింది. ఇటీవల ఓ రాష్ట్రంలో అరుదైన రెండు నల్ల చిరుతలు కనిపించినట్టు వార్తలు వచ్చాయి. ఏ రాష్ట్రంలో?

**6** ఓ భారత యువ చదరంగ క్రీడాకారిణి ఇటీవల గ్రాండ్ మాస్టర్ హోదా దక్కించుకుంది. ఆమె సోదరుడు కూడా గ్రాండ్ మాస్టర్ కావడంతో, ఇలాంటి రికార్డు సాధించిన తొలి సోదర, సోదరి ద్వయంగా వార్తల్లో నిలిచిన ఆ క్రీడాకారులు ఎవరు?

**7** భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్య అంతరిక్ష రంగంలో సహకారానికి దోహదం చేసినందుకు ఫ్రాన్స్ ప్రభుత్వ అత్యున్నత చెవలియర్ ఆఫ్ ద లీజియన్ ఆఫ్ ఆనర్ పురస్కారం అందుకున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో శాస్త్రవేత్త ఎవరు?

**8** ఓ వైపు వాలి ఉన్న టవర్ అనగానే ఇటలీలోని పీసా టవర్ గుర్తుకొస్తుంది. అయితే, అదే దేశంలోని బొలోగ్నా నగరంలో వెయ్యేండ్ల కింద 4 డిగ్రీల వాలుతో నిర్మించిన మరో కట్టడం కూలిపోయే దశకు చేరుకుంది. దాని పేరేంటి?

**9** సుమారు 14 లక్షల మంది బాలికలను బడిబాట పట్టించి మహిళా సాధికారత దిశగా కీలక పాత్ర పోషించిన ఓ సామాజిక కార్యకర్తకు ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఇన్నొవేషన్ సమ్మిట్ ఫర్ ఎడ్యుకేషన్ (వైజ్) పురస్కారం లభించింది. ఆమె పేరేంటి?

**10** గుజరాత్‌కు వెలుపల తొలిసారిగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 20 ఎకరాల స్థలంలో సింహాల సఫారి ఏర్పాటు చేయనున్నారు. వచ్చే జనవరిలో ప్రారంభం కానున్న ఈ సఫారీ ఎక్కడ ఏర్పాటు కానుంది?



















## జవాబులు

1. హెన్రీ ఆల్ఫ్రెడ్ కిసింజర్
2. కరణ్ జోహార్
3. సఫీనా నముక్వాయా
4. బైజూస్ యజమాని రవీంద్రన్
5. ఒడిశాలో
6. ఆర్. ప్రజ్ఞానంద, ఆర్. వైశాలి
7. వి.ఆర్.లలితాంబిక
8. గారిసెండా టవర్ (క్రీ.శ. 1109లో నిర్మాణమైంది)
9. ఎడ్యుకేట్ గర్ల్స్ వ్యవస్థాపకురాలు సఫీనా హుస్సేన్ (ఈ పురస్కారం అందుకున్న తొలి భారతీయ మహిళ)
10. సిలిగురిలోని నార్త్ బెంగాల్ యానిమల్ పార్క్‌లో